
ప్రజల మాట ప్రగతి బాట

మల్కాజిగిరి నియోజకవర్గం

# ఎమ్మెల్యేను చేయండి.. మెట్రో రైలు తెస్తా..

## ● బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 24: ఎన్నికల్లో తనను గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు మెట్రో రైలును అందుబాటులోకి తెస్తానని బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్ల పరిధిలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పలు సమావేశాల్లోనూ పాల్గొన్న మర్రి రాజశేఖర్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం మూడేండ్ల కిందట మల్కాజిగిరి నియోజకవర్గానికి మెట్రో రైలు నడిపేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. అయితే కరోనా రావడంతో పెండింగ్‌లో పడిందని, ఎన్నికల తర్వాత మెట్రోరైలు నడిపించేందుకు తన వంతుగా కృషి చేస్తానన్నారు. మోడల్ మల్కాజిగిరి నియోజకవర్గంగా అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. మల్కాజిగిరి ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మర్రి మమతారెడ్డి, కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, మురుగేశ్, మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, నాయకులు బద్దం పరశురాంరెడ్డి, జీకే హన్మంతరావు, అమీనుద్దీన్, భాగ్యనందరావు, సయ్యద్ మోసిన్, చిన్నయాదవ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



అల్వాల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డిని సన్మానించిన స్థానిక నాయకులు

### కుల వృత్తులను బీఆర్ఎస్ ప్రోత్సాహం..

కుల వృత్తులకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని ఆ పార్టీ మల్కాజిగిర అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మచ్చబొల్లారంలో నిర్వహించిన ఆరెకటిక ఆత్మీయ సమ్మేళనంలో మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ అన్ని కుల వృత్తులు, కుల సంఘాల సమస్యలను పరిష్కరిస్తున్నదన్నారు. ఇప్పటికే ప్రభుత్వం అనేక రకాలుగా కుల వృత్తుల వారికి చేయూనందించిందని అన్నారు. అనంతరం తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ మెంబర్ సుధాకర్ శర్మ ఆధ్వర్యంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో తన గెలుపు తథ్యమన్నారు. అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతీశ్రీనివాస్‌రెడ్డి, చింతల శ్రీనివాస్‌రెడ్డి, కల్వకుంట్ల కన్నారావు, డోలి రమేశ్, గౌలికర్ రవీందర్, శివశంకర్, గౌలికర్ శైలేందర్, అశోక్, భారత్, దినేశ్, రాజేందర్, వర్ష, నాగరాజు, నితేశ్, సాయి, రాజారామ్, సురేశ్, నవీన్, సుమలతశర్మ, సుధాకర్‌శర్మ, శ్రీనివాస్, ఐనార్‌కుమార్, చంద్రకళ, ప్రభు, శ్రీధర్, భరద్వాజ్, పద్మ, శారద, లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అల్వాల్ డివిజన్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు



మచ్చ బొల్లారంలో ఆరెకటిక కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి



వెంకటాపురం డివిజన్ ఇందిరానగర్‌లో ప్రచారం చేస్తున్న సయద్ మోసిన్



ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు, బీఆర్ఎస్ నాయకులు



మల్కాజిగిరిలో ప్రచారం చేస్తున్న బ్రాహ్మణ పరిషత్ సభ్యులు సుమలతశర్మ



ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లో రాజశేఖర్‌రెడ్డికి బొట్టు పెట్టి దీవిస్తున్న మహిళ

## నేడు దివ్యాంగులకు క్విజ్ పోటీలు

జూబ్లీహిల్స్, నవంబర్ 24: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం 2023– 24 పురస్కరించుకుని తెలంగాణలోని దివ్యాంగ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నారు. నేరేడ్‌మెట్‌లోని హెలెన్ కిల్లర్ దివ్యాంగుల కళాశాల, బెంగళూరుకు చెందిన సేవ– ఇన్– ఆక్షన్ సంస్థ సౌజన్యంతో రాష్ట్రంలోని దివ్యాంగ విద్యార్థులకు 'క్విజ్ ఏబుల్డ్– నాలెడ్జ్ ఫర్ ఆల్' కాన్సెప్ట్‌తో క్విజ్ నిర్వహించనున్నారు. విద్యార్థుల్లో జిజ్ఞాసను పెంపొందించే విధంగా లక్డీకాపూల్‌లోని ప్రసాద్ కేఎల్ఎం ఆడిటోరియం రెడ్‌హిల్స్ ఎఫ్‌టిసీసీఐలో శనివారం సుమారు 300 మంది దివ్యాంగ విద్యార్థులకు ఈ క్విజ్ పోటీలు నిర్వహిస్తామని ప్రతినిధి పి.ఉమర్‌ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. అంధులు, చెవిటి, మూగ, సీపీ ఆటిజం, బుద్ధిమాంద్యం కలిగిన పిల్లలకు ప్రత్యేక పద్ధతిలో ఈ పోటీలు నిర్వహించనున్నారు.



మౌలాలి డివిజన్‌లో జరిగిన సమావేశంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు, మాట్లాడుతున్న పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి – మల్కాజిగిరి

## బీఆర్ఎస్‌కు తిరుగులేదు.. మర్రికి ఓటమి లేదు..

● ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి సతీమణి మమతారెడ్డి



గౌతంనగర్‌లో ప్రచారం చేస్తున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి సతీమణి మమతారెడ్డి, కార్పొరేటర్ సునీతారాము యాదవ్

నేరేడ్‌మెట్, నవంబర్ 24: మల్కాజిగిరిలో బీఆర్ఎస్ పార్టీకి తిరుగులేదు.. మర్రి రాజశేఖర్‌రెడ్డికి ఓటమి లేదని.. ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి సతీమణి మర్రి మమతారెడ్డి అన్నారు. శుక్రవారం గౌతంనగర్ డివిజన్‌లోని పలు కాలనీల్లో కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్‌తో కలిసి ఇం టింటి ఆమె ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మమతారెడ్డి మాట్లాడు తూ సంక్షేమ సర్కారుకు ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మర్రి మమతారెడ్డి

## అభివృద్ధిని చూసి ఓటెయ్యండి..



నేరేడ్‌మెట్‌లో గడపగడపకు బీఆర్ఎస్ పథకాలను వివరిస్తూ ప్రచారం చేస్తున్న బోనగిరి సురేశ్‌యాదవ్, నాయకులు

నేరేడ్‌మెట్, నవంబర్ 24: సీఎం కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరిందని, అభివృద్ధిని చూసి ఓటేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బోనగిరి సురేష్‌యాదవ్, రంపె చంద్రమౌళి ప్రజలను కోరారు. శుక్రవారం నేరేడ్‌మెట్, వినాయకనగర్‌లో ఇంటింటికీ తిరుగుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, భవిష్యత్‌లో



వినాయకనగర్‌లో ప్రచారం చేస్తున్న రంపె చంద్రమౌళి, తదితరులు

మరింత అభివృద్ధి చేసేందుకు బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయ మాటలు నమ్మి ఆగం కావద్దని, సమస్యలను విస్మరించి మోసం చేసే పార్టీలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట తప్పరని, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రంలో చీకట్లే మిగులుతాయని అన్నారు. కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి

మల్కాజిగిరి, నవంబర్ 24: ప్రమాదవశాత్తు బాత్‌రూమ్‌లో జారి కిందపడి దవాఖానలో చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతిచెందిన సంఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మల్కాజిగిరి బాలాజీ టెంపుల్ వద్ద నివసిస్తున్న చిలుక శాంతమ్మ(68) ఈనెల 6న ఇంట్లో ప్రమాదవశాత్తు బాత్‌రూమ్‌లో జారి కిందపడి గాయాలపాలైంది. చికిత్స నిమిత్తం ఆమెను సికింద్రాబాద్‌లోని గాంధీ దవఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.